
# నాయకునికి నల్లుల వినతి



ముఖ్యమంత్రి గారికి మెలకువ వచ్చింది.

మెర్క్యురీ పైల్ రెండు గంటలు సూచిస్తోంది. ఇలా అర్థంతరంగా మెలకువ వచ్చిం దేమిటి చెప్మా అనుకుంటూ ఆవులించి బొజ్జ నిమురుకున్నారు ముఖ్యమంత్రిగారు. 'రాష్ట్రంలో ఎలాంటి గందరగోళం లేదే! కేంద్రం నుండి ఎలాంటి సంచలన వార్త రాలేదే! మధ్యంతర ఎన్నికల ప్రసక్తే లేదు! మరి తన కెందుకు మెలకువ వచ్చినట్లు? ఏదో ఉంది!'. అది ఏదో అంతుపట్టల దాయనకు. లేచి, దీపం వెలిగించారు. ఆ వెలుగులో మంచం మీద బారులుగా ఉన్న నల్లులు కనిపించాయి. ఆశ్చర్యం అనిపించింది ముఖ్యమంత్రిగారికి. 'వాటీజ్ దిస్ నాన్సెన్స్!' అనుకున్నారు. కొన్ని నల్లులు శరీరం మీద పాకడం గమనించి, కోపంతో పిపారేయబోయారు.

"ప్లీజ్, సి.ఎం. గారూ! మమ్మల్ని ఏమీ చేయకండి. మేము మీ రక్తాన్ని తాగడానికి రాలేదు. మెమోరాండం సమర్పించుకుందామని వచ్చాం" అన్నది ఓ నల్లి.

"నల్లుల మెమోరాండమా? అదీ ఇంత రాత్రప్పుడు ...!" ఒకింత ఆశ్చర్యాన్నీ రెండింతల కోపాన్నీ మేళవించి అన్నారు.

"మరి వగలల్లా వి.ఐ.పీ.లూ, మీ చెమ్చాలూ మిమ్మల్ని అంటిపెట్టుకుంటారాయె. అయినా, కాకపోయినా మేము చరించే వేళ ఇదే. మేము మీ రాష్ట్రానికి చెందిన నల్లులం. మా కష్టం, సుఖం మీతో కాక ఇం కెవరితో చెప్పుకుంటాం!" అన్నది ఒక నల్లి.

"మేము మిమ్మల్ని కరిచామనుకుంటున్నారేమో, అబ్బే! లేపాం. అంతే!" అన్నది ఇంకో నల్లి.


"బాగుంది, ఇంతకీ ఏమిటి మీ మెమోరాండం?" విసుగ్గా అన్నారు సి.ఎం.

"మీరు సినిమాలకు విధించే పన్నులను రద్దు చేయాలి." నల్లులన్నీ కోరస్‌గా అన్నాయి.

"సినిమాలకు విధించే పన్నులకూ, మీకూ సంబంధం ఏమిటి?" సి.ఎం. అడిగారు.

"బాగుందండీ. సినిమాకూ, మాకూ ఉన్న అవినాభావ సంబంధం తెలియని మీరు ముఖ్యమంత్రి అంటే ఎవరన్నా నవ్వి పోతారు - మీకు జీ.కే. లేదని. అసలు మా జనాభా అంతా బతుకుతున్నది సినిమా హాళ్లల్లో. పుట్టడమూ, గిట్టడమూ అక్కడే. అయ్యా! మా పెళ్లాం పిల్లల్ని సినిమా హాళ్లలోనే పెంచి పోషించుకుంటున్నాం కొన్ని వదుల సంవత్సరాల నుంచి. ఈ టీ.వీ., వీడియోలు వచ్చిన దగ్గరనుంచి ప్రేక్షకులు కరువైపోయారు. పస్తులతో మాడి ఛస్తున్నాం!" అన్నాయి కొన్ని నల్లులు కోరస్‌గా.

"ఛీ! సిగ్గు లేదూ మీకు? పైగా చెప్పుకుంటున్నారు! ఒకరి రక్తం పీల్చి బతికేది బతుకేనా? ఎంత ధైర్యం మీకు నా ఎదుట




వడడానికి? మీలాంటి వరాన్నభుక్కులతో నే ననలు మాట్లాడను, పొండి అవతలకి!" అన్నాడు ముఖ్యమంత్రి.

"అలా అయితే మీరు ఎవరితోనూ మాట్లాడలేరు. మీతో మీరు కూడా. వరాన్నభుక్కు కాని దెవరండీ ఈ దేశంలో, మరీ బడాయి!" అన్నదో కొంటె నల్లి వయ్యారంగా చూస్తూ.

"నరి నరి ...! మాటలు నేర్చారు! అనలు మీరలా వాళ్ల రక్తం పీలుస్తున్నందుకే ప్రేక్షకులు థియేటర్లకు దూరమవుతున్నారేమో ఆలోచించారా?" అన్నాడు ముఖ్యమంత్రి.

"మీరే ఆలోచించండి, ఇప్పుడొచ్చే సినిమాలకు మే మలా కుడుతూ ఉండబట్టే మేలుకొని గోక్కుంటూ సినిమాలు చూడగలుగుతున్నారు. లేకపోతే హాయిగా నిద్రపోయేవారు ప్రేక్షకులు. పూర్వకాలంలో సినిమా విడుదలకు ముందు ప్రత్యేకంగా షో వేసేవారు నల్లులుండే థియేటర్లలో. చిత్రం బాగుంటే మా దాడిని తట్టుకుని చిత్రంలో లీనమైపోయేవారు. అది గమనించి నిర్మాత తన చిత్రం వైఖరి తెలుసుకునేవాడు. ఇప్పు డలాంటి షోలు ఏ.సీ. థియేటర్లలో ఏర్పాటు చేస్తున్నారు. ఆ తరువాత విడుదలయ్యాక అవి దెబ్బతింటున్నాయి!" అన్నది ఓ నల్లి.

"మీ తర్కం బాగానే ఉంది గానీ, వీడియోలను మేము అవలేం. మీరే ఎంచక్కా బంధుమిత్ర నపరివారంగా థియేటర్లు వదిలేసి వీడియో పార్లర్లకు పోవచ్చు గదా!" అన్నారు.

"మే మలా వెళ్లం. అక్కడ చిత్రాల పేరుతో నీలి చిత్రాలు చూపుతారు. మా యువతరం అలాంటి చిత్రాలు చూసి పాడైపోరా? అదీ గాక రైడింగ్ పేరుతో వచ్చి తిష్ఠ వేసుకుని పోలీసువారే అలాంటి చిత్రాలు చూస్తుంటారు. పొరపాటున వారిని కరిచా మనుకోండి. మేము అన్యాన్యులమైపోతాం. వాళ్లే ప్రజల రక్తం తాగి బతుకుతూంటారు. మేము డైరెక్ట్‌గా రక్తం పీల్చుకోవడం వేరు! ఒకరు పీల్చిన రక్తాన్ని తిరిగి పీల్చడం వేరు! ఎయిడ్స్ కంటే భయంకరమైన వ్యాధులు వస్తాయి. అవన్నీ పిల్ల నల్లులకు తెలియవు కదా! అదీగాక సినిమా థియేటర్లతో మాకు అర్ధ శతాబ్ది అనుభవం ఉంది, అనుబంధం ఉంది. ఈనాడు దాని పరిస్థితి దీనంగా ఉందని వదిలి పెట్టిపోతామా? మేం మీ రాజకీయాలలోని ఆయారాం-గయారాంల మనుకున్నారా? మీ మనుషుల రక్తం తాగినా నరే మాకు మనిషి బుద్ధులు రావండోయ్!" అన్నది ఒక గడుసు నల్లి.

"బాగానే ఉంది కానీ, నే నొక్కణ్నే ఏ నిర్ణయమూ తీసుకోలేను గదా! చర్చకి పెట్టాలి కదా విషయాన్ని. అయినా అలా పన్ను తీసేయడం, మానడం అనేది ఆర్థిక శాఖకు నంబంధించిన విషయం. అలా తీసిపారవేశారే అనుకోండి, రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుంది. అది పూడ్చడం ఎలా? అఫ్‌కోర్స్! సారా నిషేధంతో ఏర్పడిన గండిని బ్రాందీ, విస్కీలతో పూడుస్తున్నాం కదా! ఏమైనా అందరితో చర్చించి తీసుకోవలసిన నిర్ణయం ఇది" అన్నారు ముఖ్యమంత్రి.

"అన్నీ అందరినీ అడిగే చేస్తున్నారా? మీ దంతా అనార్కిజం కదండీ! మీ కెదురేముంది? మీ మాటను కాదంటే మాజీ అవ్వాల్సిందే కదా! అయినా మీ కో విషయం చెప్పాలి. ఈ నమయానికి మీ మంత్రిమండలిలోని వారందరూ మేల్కొని మా వాళ్ల దాడి వలన బరుక్కుంటూ ఉంటారు. వాళ్లకీ చెప్పిస్తున్నాం. రేపు మీ రడిగినా మీ మాట కాదనరు!" అన్నది ఒక నల్లి.

సి.ఎం. గారికి అనుమానం వచ్చి మంత్రులందరి ఇళ్లకీ ఫోన్ చేస్తే అవి చెప్పినవి నిజం అని తేలింది.

"అయినా నరే, ప్రతిపక్షం వాళ్లొకళ్లున్నారు కదా! ఎక్కదీసి, లెక్కవేయరా? ప్రజల రక్తాలని పీల్చుకునేవాళ్లకు వత్తాసు పలికిన సి.ఎం. డౌన్ డౌన్ అని ఉద్యమాలు లేవదీయరా?" అన్నాడు.

నల్లులు శరీరాలు అవమాన భారంతో కుమిలిపోయాయి.

"ఏమిటండీ, అస్తమానం మమ్మల్ని రక్తం తాగి బతికేవాళ్లు రక్తం తాగి బతికేవాళ్లు అంటున్నారు, అవమానిస్తున్నారు. అవునండీ! మేము డైరెక్ట్‌గా రక్తం తాగి బతుకుతున్నాం. మా నైజం అది! మా ఆహారం అది. ఇన్‌డైరెక్ట్‌గా మీ ప్రభుత్వ వ్యవస్థ ఎలా బతికి బట్టకడుతుందో మీకు తెలియదా? అది ప్రజల్ని పీల్చి పిప్పి చేయడం కాదా! అమ్మ పుట్టిల్లు మేనమామకు చెప్పినట్టు ఈ ఉత్తుత్తి కబుర్లు మా దగ్గర అనబోకండి!" అన్నది ఓ ఆవేశపరురాలైన నల్లి.

"ఇది మర్యాద కాదు. నా ఇంటికొచ్చి నన్ను దబాయిస్తారా! అనలు మీరు మెమోరాండం ఇవ్వడానికి వచ్చారా? జగడం వేసుకోడానికి వచ్చారా? అనలు మీరు చెప్పిన దేదీ నేను వినను. ఏం చేస్తారు?"

బీ.పీ. పెరిగి అరవసాగాడు ముఖ్యమంత్రి.

"ఏమండోయ్, ముఖ్యమంత్రిగారూ! మీ అరుపులకు జడవడానికి మేము ఎమ్మెల్యేలం కాదు, నల్లులం! మా కోరిక ఎలా సాధించుకోవాలో మాకు తెలును. మేము ఈ మెమోరాండం ప్రధానమంత్రికి నమర్పించగలం. అందువలన మీ పరువు ఏమవుతుందో ఆలోచించండి. ఏం, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి నంబంధించిన వ్యవహారం; అది నిద్రపోతోందా? అన్నారనుకోండి. ఏమవుతుంది? మేం ఏం చేసినా ఒక పద్ధతి ప్రకారం చేస్తాం! త్రూ ప్రావర్ ఛానల్. అనలు మేము తలుచుకుంటే మీ రెంత? మీ పదవినీ, మిమ్మల్నీ తలక్రిందులు చేయగలం! మా శక్తి మీ కింకా తెలియదేమో!" యువ నల్లులు ఆవేశపడసాగాయి.

ఆ మాట అనగానే సి.ఎం. కలవర పడ్డారు.

"మా పదవినీ, మమ్మల్నీ తలక్రిందులు చేస్తారా? ఎలా?" అడిగారొయ్ ఆనక్తిగా.

"అలా అడగండి! అయినా అది మా జాతి రహస్యం. ఎవరికి చెప్పము కాని, మనంమనంఒక జాతివాళ్లలాంటివాళ్లం కదా! అందుకనే చెబుతున్నాం. మేము ఒకరి పదవిని ఊడగొట్టదలిచా మనుకోండి. రాత్రంతా నిద్రపోనీయకుండా కుట్టడం ప్రారంభిస్తాం. నిద్ర లేమి కారణంగా శాసనసభలో అవాకులు చెవాకులు వాగుతాడు. తలతిక్క నిర్ణయాలు ఛేస్తాడు. వెనక్కి తీసుకోలేని మాటలు అంటాడు. అంతే! అయ్యగారి పని మటాష్!" అన్నది పెంకి నల్లి.

"హి హి హి! మీ రంతకు తగినవాళ్లే! శాంతించండి. రేపు ఆలోచిస్తాను. నన్ను మాత్రం ఎప్పుడూ అలా నతాయించకండి సుమా! ఈ పదవి నాకు ఆక్సిజన్ లాంటిది. అది లేనిదే బతకలేను. నరే, ఇంకా రాత్రి మిగిలుంది. నేను నిద్రపోతాను. నిశ్చింతగా మీరూ విశ్రాంతి తీసుకోండి, గుడ్ నైట్!" అన్నాడు ముఖ్యమంత్రి ఆవులిస్తూ.

"గుడ్ నైట్, సి.ఎం. గారూ! అకారణంగా మే మెవరికీ హాని తలపెట్టం. మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు చింతిస్తున్నాం, వెళ్లొస్తాం" అని బారులు బారులుగా సాగిపోయాయి నల్లులు.

★

హిందీ మూలం : ఘనశ్యామ్ అగర్వాల్

స్వేచ్ఛానువాదం : మరో ఛార్లెస్

[హిందీ ఎక్స్‌ప్రెస్ స్క్రీన్ సౌజన్యంతో]